అటు నువ్వే ఇటు నువ్వే మనసెటు చూస్తే అటు నువ్వే
ఎటు వెళుతున్నా ఏం చేస్తున్నా ప్రతి చోటా నువ్వే
అటు నువ్వే ఇటు నువ్వే అలికిడి వింటే అది నువ్వే
అదమరపైనా పెదవుల పైన ప్రతి మాట నువ్వే

అపుడు ఇపుడు ఎపుడైనా నా చిరునవ్వే నీ వలన తెలియని లోకం తీపిని నాకు రుచి చూపావులే
పరిచయమంతా గతమేనా గురుతుకు రాదా క్షణమైనా ఎదురుగ ఉన్నా నిజమే కాని కలవైనావులే
రంగు రూపం అంటూ లేనే లేనిది ఈ ప్రేమ చుట్టూ శూన్యం ఉన్నా నిన్ను చూపిస్తూ ఉంది
దూరం దగ్గరంటూ నీడ చూడదీ ప్రేమ నీలా చెంత చేరి నన్ను మాటాడిస్తుంది
కను పాప లోతులో దిగిపోయి ఇంతలా ఒక రెప్ప పాటు కాలమైనా మరపే రావుగా
ఎద మారు మూలలో ఒదిగున్న ప్రాణమై నువ్వు లేని నేను లేనె లేను అనిపించావుగా
అటు నువ్వే ఇటు నువ్వే మనసెటు చూస్తే అటు నువ్వే
ఎటు వెళుతున్నా ఏం చేస్తున్నా ప్రతి చోటా నువ్వే
అటు నువ్వే ఇటు నువ్వే అలికిడి వింటే అది నువ్వే
అదమరపైనా పెదవుల పైన ప్రతి మాట నువ్వే

నాకే తెలియకుండా నాలో నిన్ను వదిలావే నేనే నువ్వయేలా ప్రేమ గుణమై ఎదిగావే
మాటే చెప్పకుండా నీతో నువ్వు కదిలావే ఇటుగా చూడనంటూ నన్ను ఒంటరి చేశావే
ఏకాంత వేళలో ఏ కాంతి లేదురా నలుసంత కూడా జాలి లేని పంతాలేంటిలా
నీ తోడు లేనిదే మనసుండలేదురా నీ పేరు లేని ప్రేమనైనా ఊహించేదేలా
అటు నువ్వే ఇటు నువ్వే మనసెటు చూస్తే అటు నువ్వే
ఎటు వెళుతున్నా ఏం చేస్తున్నా ప్రతి చోటా నువ్వే
అటు నువ్వే ఇటు నువ్వే అలికిడి వింటే అది నువ్వే
అదమరపైనా పెదవుల పైన ప్రతి మాట నువ్వే

www.telugulyrics.org